**GROUP - B**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**(16వ శాసనసభ ఐదవ సమావేశం)**
**2026వ సం॥ మార్చి, 6వ తేది, శుక్రవారం**
**వాగ్రూపమున అడుగబడు ప్రశ్నల జాబితా**

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**(FIFTH SESSION OF 16TH LEGISLATIVE ASSEMBLY)**

## List of Questions for Oral Answers

**Friday, the 6th March, 2026**

**131.**

### పేదలకు ఇళ్ళు

**1395** - సర్వశ్రీ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, బి. విరూపాక్షి:- గృహ నిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) జూన్, 2024 నుండి ఇప్పటివరకు పేదలకు ప్రభుత్వం జిల్లాల వారీగా మంజూరు చేసిన ఇళ్ళ వివరములు ఏమి;

(ఆ) జూన్, 2025 నుండి ఇప్పటివరకు నిర్మించిన ఇళ్ళ వివరములు ఏమి;

(ఇ) 2019-2024 మధ్యకాలంలో మంజూరు చేయబడిన మరియు పూర్తిచేయబడిన మొత్తం ఇళ్ళ సంఖ్య ఎంత; ఆ వివరములు ఏమి?

**131.**

### HOUSES TO POOR

**1395** - Sarvasri Akepati Amarnath Reddy, Buchepalli Siva Prasad Reddy, B. Virupakshi:- will the MINISTER FOR HOUSING be pleased to state:

(a) the district-wise details of houses sanctioned by the Government from June, 2024 to till now;

(b) the details of houses constructed from June, 2025 to till now;

(c) the number of houses sanctioned and completed during 2019-2024 and the details thereof?

**132.**

### గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు మండలంలో డిస్నీ వరల్డ్

**1202**- శ్రీ బూర్ల రామాంజనేయులు:- పర్యాటక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) ప్రత్తిపాడు నియోజకవర్గం, వట్టి చెరుకూరు మండలంలోని కర్నూతల గ్రామంలో 171.14 ఎకరాల విస్తీర్ణంలో డిస్నీ వరల్డ్ లాంటి వినోద సదుపాయాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఆ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమి?

**132.**

### DISNEY WORLD IN VATTICHERUKURU MANDAL, GUNTUR DISTRICT

**1202** - Sri Burla Ramanjaneyulu:- will the MINISTER FOR TOURISM be pleased to state:

(a) whether there is any proposal with the Government to set up a recreation facility like Disney World in the extent of 171.14 acres in Kurnoothala village of Vatticherukur Mandal, Prathipadu Constituency;

(b) if so, the measures taken by the Government in this regard?

133.

## వడ్డీ లేని రుణాల పథకం

1391- డా. దాసరి సుధ, సర్వశ్రీ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, తాటిపర్తి చంద్ర శేఖర్ :- ఎమ్ఎస్ఎమ్ఈ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) ప్రభుత్వం సున్నా వడ్డీ పథకం క్రింద మహిళలకు ఏవైనా నిధులను మంజూరు చేసినదా;

(ఆ) అయినచో, సదరు పథకం క్రింద 2019-2024 మధ్యకాలంలో మరియు జూన్, 2024 నుంచి ఇప్పటివరకు మంజూరు చేయబడిన నిధుల మొత్తం ఎంత;

(ఇ) ఆ వివరములు ఏమి?

134.

## మండపేట నియోజకవర్గంలోని రహదారులు

1233- శ్రీ వేగుళ్ళ జోగేశ్వరరావు:- రహదారులు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) మండపేట నియోజకవర్గంలోని సోమేశ్వరం-రాజానగరం, మండపేట - కపిలేశ్వరం, మండపేట-జొన్నాడ, మండపేట-ఏడిద వంటి ప్రధాన రహదారులు మరియు అన్ని ఇతర ఆర్&బి రహదారులు శిథిలావస్థ స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ రహదారులను పునర్నిర్మించడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా;

(ఇ) మండపేట పట్టణంలో ట్రాఫిక్‌ను తగ్గించడానికి 2017లో మారేడుబాక మీదుగా బైపాస్ రహదారి మంజూరు చేయబడిన విషయం మరియు భూసేకరణ కోసం మారేడుబాక మరియు మండపేటలో 4 ఎకరాల 59 సెంట్ల భూమిని ఆర్&బి శాఖ గుర్తించిన విషయం కూడా వాస్తవమేనా మరియు ఆ బైపాస్ రహదారి ప్రస్తుత స్థితి ఏమి;

(ఈ) ద్వారపూడి-యానం రహదారిపై తాపేశ్వరం వద్ద బైపాస్ రహదారి నిర్మాణం కోసం 2018లో భూసేకరణ పూర్తి చేసి రూ.5.40 కోట్లు వెచ్చించిన విషయం వాస్తవమేనా; ఆ బైపాస్ రహదారి నిర్మాణం ఎప్పటిలోగా పూర్తి చేస్తారు; ఆ వివరములు ఏమి?

133.

## VADDILENI RUNALU SCHEME

1391- Dr. Dasari Sudha, Sarvasri Akepati Amarnath Reddy, Tatiparthi Chandra Sekhar:- will the MINISTER FOR MSME be pleased to state:

(a) whether the Government has sanctioned any funds to women undr Zero Interest Scheme;

(b) if so, the quantum of funds sanctioned during 2019-2024 and from June, 2024 to till date under the said scheme and

(c) the details thereof?

134.

## ROADS IN MANDAPETA CONSTITUENCY

1233- Sri Vegulla Jogeswara Rao:- will the MINISTER FOR ROADS & BUILDINGS be pleased to state:

(a) whether it is a fact that major roads like Someswaram-Rajanagaram, Mandapeta-Kapileswaram, Mandapeta-Jonnada, Mandapeta-Yedida and all other R&B roads in Mandapeta Constituency are in a dilapidated condition;

(b) if so, whether there are any proposals to reconstruct the above roads;

(c) whether it is also a fact that the bypass road sanctioned in 2017 via Maredubaka to reduce traffic in Mandapeta town and the R&B Department identified 4 acres 59 cents of land in Maredubaka and Mandapeta for land acquisition and the status at which the said bypass road stands at present;

(d) whether it is a fact that land acquisition was completed in 2018 for construction of bypass road at Tapeswaram on the Dwarapudi-Yanam road and incurred an amount of Rs.5.40 Crores; the time by when the said bypass road will be constructed; the details thereof?

135.

## సెజ్ నిర్వాసితులకు నష్టపరిహారం

**1525-** శ్రీ సుందరపు విజయ కుమార్:- పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రత్యేక ఆర్థిక ప్రాంతాల ఏర్పాటు కోసం భూసేకరణ వలన నష్టపోయిన నిర్వాసితులకు ప్రభుత్వం ఏమైనా నష్టపరిహారం చెల్లించినదా;

(ఆ) లేనిచో, జాప్యానికి గల కారణములు మరియు ఎప్పటిలోగా పరిహారం చెల్లిస్తారు?

136.

## రాష్ట్రంలో డార్క్ స్టోర్లు

**1473 -** శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్:- ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా నడుపబడుతున్న డార్క్ స్టోర్ల వివరములు ఏమి;

(ఆ) ఈ స్టోర్లను సమీక్షించడానికి ఏవైనా ప్రత్యేక విధానాలు మరియు తనిఖీ పద్ధతులు అవలంబిస్తున్నారా;

(ఇ) అయినచో, ఆ వివరములు ఏమి?

137.

## పల్లె పండుగ

**1460-** శ్రీ కొణతాల రామకృష్ణ- ఉప ముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి)దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) ప్రభుత్వం "పల్లె పండుగ-2.0"ని ప్రారంభించినదా, అయినచో, సదరు కార్యక్రమానికి మంజూరు చేసిన బడ్జెటు ఎంత;

(ఆ) ఎస్ఎఎస్‌సిఐ (మూలధన పెట్టుబడి కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం) నిధి కింద భారత ప్రభుత్వం నుండి ఏవైనా నిధులు అందినవా; అయినచో, ఆ వివరములు ఏమి?

135.

## COMPENSATION TO DISPLACED PERSONS OF SEZs

**1525 -** Sri Sundarapu Vijay Kumar:- will the MINISTER FOR INDUSTRIES & COMMERCE be pleased to state:

(a) whether the Government has paid any compensation to the displaced persons of land acquisation in Special Economic Zones in the State;

(b) if not, the reasons for delay and by when it will be paid?

136.

## DARK STORES IN THE STATE

**1473 -** Sri Adireddy Srinivas:- will the MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE be pleased to state:

(a) the District-wise and Constituency-wise details of Dark Stores functioning in the State;

(b) whether any special procedures and inspection methods are adopted to review these stores;

(c) if so, the details thereof?

137.

## PALLE PANDUGA

**1460 -** Sri Konathala Rama Krishna:- will the DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT) be pleased to state:

(a) whether the Government have initiated Palle Panduga-2.0, if so the budget sanctioned for the said programme;

(b) whether any funds have been received from Government of India under SASCI (Special Assistance to the State for Capital Investment) Fund; if so, the details thereof?

138.

## ఆహార కల్తీ

**1287 - శ్రీమతి గళ్ళా మాధవి:-** ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఆహారకల్తీని నివారించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి;

(ఆ) ఆ వివరములు ఏమి?

139.

## గోదావరి జిల్లాలలో పురాతన దేవాలయాల అభివృద్ధి

**1448- శ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి:-** దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని నదీ పరీవాహక ప్రాంతాన్ని మినహాయించి గోదావరి జిల్లాలలోని పురాతన దేవాలయాలను అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఆ) అయినచో, దీనికి సంబంధించి విడుదల చేయవలసిన నిధుల పరిమాణం ఎంత; ఆ వివరములు ఏమి?

140.

## చినలతరిపి ఉద్యానవన కళాశాల పనులు

**1329- శ్రీ ఇంటూరి నాగేశ్వర రావు:-** వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) 2014-2019 మధ్యకాలంలో గుడ్లూరు మండలంలోని చినలతరిపి గ్రామం వద్ద ఉద్యానవన కళాశాల మంజూరు చేయబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ పనులు ఎప్పటినుండి ప్రారంభమవుతాయి?

అమరావతి
05.03.2026

ప్రసన్న కుమార్ సూర్యదేవర
సెక్రటరీ-జనరల్, శాసనవ్యవస్థ

138.

## FOOD ADULTERATION

**1287** - Smt. Galla Madhavi:- will the MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE be pleased to state:

(a) the steps being taken by the Government to prevent food adulteration in the State and

(b) the details thereof?

139.

## DEVELOPMENT OF ANCIENT TEMPLES IN GODAVARI DISTRICTS

**1448** - Sri Nallamilli Ramakrishna Reddy:- will the MINISTER FOR ENDOWMENTS be pleased to state:

(a) whether there is any proposal with the Government to develop ancient Temples in the Godavari districts excluding the river basin in view of the ensuing Godavari Pushkarams;

(b) if so, the quantum of funds to be released in this regard; the details thereof?

140.

## WORKS OF CHINALATARIPI HORTICULTURE COLLEGE

**1329** - Sri Inturi Nageswara Rao:- will the MINISTER FOR AGRICULTURE be pleased to state:

(a) whether it is a fact that a Horticulture college was sanctioned at Chinalataripi village in Gudluru mandal during 2014-2019;

(b) if so, by when the works will be started?

Amaravati
05.03.2026

**PRASANNA KUMAR SURYADEVARA**
Secretary-General to Legislature

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati